

మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ
M.Sc., Ph.D.

అఖండమండలాకారం వ్యాప్తంయేన
చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

**12 ఏళ్ళు నిరంతరం నేను నా గురువుని తప్ప ఇంక ఎవరినీ చూడలేదు!** ఎవరన్నారు ఈ మాటలు? (షిర్డీసాయి)

అంటే మీ ఉద్దేశ్యం సాయి ఆ 12 ఏళ్ళు భోజనం చేయలేదనా, స్నానం చేయలేదనా? గురువుని చూడటం అంటే ఎలాంటి గురువుని చూడాలి? అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్ యత్పదం దర్శితం యేన.... అక్కడే చెప్పన్నాడు వాడు అన్ని చోట్లా వ్యాపించినటువంటి ఏ స్థితి ఉన్నదో, అఖండమండలాకారం, అణోరణీయాం మహతో మహీయాన్ అణువు దగ్గిర నుంచి ఈ విశాల ప్రపంచం అంతా ఏది వ్యాపించి ఉన్నదో దానిని దర్శించండి.

Printed Book


To ..............................
..............................
..............................
..............................

From:
Swarnayuganu,
Srinilayam, Plot No.1, Andhra Bank
Colony, Dilsikh Nagar, Hyderabad - 500 036

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 మే 2000 సంచిక - 2



## విషయ సూచిక


కలియుగమా? సత్యయుగమా? నిర్ణయం మీదే! 3

గురు చేతనత్వము - అవగాహన 4

సాధకుని జీవన విధానము 7

సోలార్ ఎనర్జీ - ప్రాథమిక విషయాలు 16

వాస్తు విజ్ఞానంలో ప్రాథమిక విషయాలు 20


(పై ఆర్టికల్స్ అన్నియు మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి ఉపన్యాసముల నుండి వ్రాయబడినవి.)


స్వర్ణయుగము

విడి ప్రతి: రూ. 15.00

సంవత్సర చందా: 120.00

చందా పంపించవలసిన చిరునామా:

ఎమ్. విశ్వనాథ ప్రసాద్,

శ్రీనిలయం, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,

దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 036

ఫోన్. నెం. 4065523



మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి మార్గదర్శకంలో ఇంగ్లీషులో వెలువడుతూన్న మాసపత్రిక

WE DECLARE

Subscription: yearly - Rs. 120.00

For Membership / Complimentary Copy / Details, write to:
Mrs. M. Vijaya Viswanadh, Sri Y.H. Seshu Prasad,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsikh Nagar,
Hyderabad - 500 036 Ph. NO. 4065523



Printed, Published and Owned by
P. Sita Ramudu and Printed at Mayur
Printing Works, Hyderabad, and Published
at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Srinilayam, Plot No. 1, Andhra Bank Colony,
Dilsukh Nagar, Hyderabad - 36.
Ph. 4065523




# కలియుగమా? సత్యయుగమా? నిర్ణయం మీదే!

పరిణామక్రమంలో మన భారతీయ చేతనత్వ విజ్ఞానము 4 స్థాయిల్ని చెప్తుంది. ఆ 4 స్థాయిల్ని మనకి అర్థమయ్యే భాషలో, మనకి ఉన్నటువంటి అనుభూతుల్ని కనక అర్థం చేసుకోదల్చుకుంటే మనము 4 రకాలుగా జీవిస్తూ ఉంటాం. 1. జాగ్రదావస్థ (మెలకువగా ఉన్న స్థితి), 2. స్వప్నావస్థ (కలలు కనే స్థితి). 3. సుషుప్తావస్థ (నిద్రాస్థితి). 4. తురీయావస్థ (పై మూడింటికి అతీతంగా ఉన్న స్థితి).

జాగ్రదావస్థను కలియుగంతో, స్వప్నావస్థను ద్వాపరయుగంతో, నిద్రావస్థను త్రేతాయుగంతో, తురీయ స్థితిని కృతయుగంతో పోలుస్తాం మనం. ఇది మనం కనక సవ్యంగా అర్థంచేసుకుంటే ఈ 2000 సంవత్సరం డిశంబర్ వరకూ కనక మీరు తీవ్రమైనటువంటి ప్రయత్నాలు చేస్తే మీరు డైరెక్ట్‌గా మధ్య ఉన్నటువంటి మూడు స్థితులు దాటేసి కృతయుగంలోకి వెళ్ళిపోవచ్చు. సత్య యుగావతరణ! అది ఋషులందరూ చెప్తోన్నది.

దాని కొరకు ఇప్పుడు నేను చెప్తోన్నది చాలా జాగ్రత్తగా అర్థంచేసుకోండి. ఈ అవకాశం ఎక్కడ మిస్సయిపోతామో అని చెప్పి, భారతదేశ స్వాతంత్ర్యానికి మనకు అర్హత లేకపోయినా, మనం ఏవిధమైనటువంటి ప్రయత్నాలు చెయ్యకపోయినా అద్భుతమైనటువంటి ఆధ్యాత్మికశక్తి యొక్క ప్రయోగం వల్ల భారతజాతి స్వతంత్ర్యం అయ్యింది. మనం నెత్తురేం చిందించకుండా, యుద్ధం చేయకుండా రవి అస్తమించనటువంటి సామ్రాజ్యాధినేతలు ఎందుకు వదిలేసి వెళ్ళిపోయారు? జాగ్రత్తగా చదవండి హిస్టరిని మళ్ళీ. భారతదేశంలో ఉన్నటువంటి మానవజాతికి ఈ స్థితి రావాలి అని మహర్షులందరూ గూడా భారతదేశానికి అప్పటికింకా పట్టుచిక్కనటువంటి స్వాతంత్ర్యం ఇప్పిస్తే మనం ఏం చేస్తున్నాం?



అంచేత మీరు ఒక ధృఢ సంకల్పం తీసుకుని ఈ 9 నెలలు కష్టపడగలుగుతే, మీరందరూ తురీయ స్థితికి 2000 కి గ్యారంటీగా వెళ్ళిపోతారు. ఎందుకు వెళ్ళిపోతారు ఈ 2000 ఋషులు దానికోసమే ప్రయత్నం చేశారు. మొగల్ ఆక్రమణ, ముస్లిమ్స్ ఆక్రమణ, బ్రిటిషర్స్ ఆక్రమణ, దానినుంచి మనయొక్క బయటకు రావటం! ఇదంతా ఋషుల ప్లానే. శ్రీకృష్ణ నిర్యాణం దగ్గర్నుంచి జరిగిన ప్లాన్ 5000 సంవత్సరాల ప్లాన్! ఇంతవరకూ ఋషుల చేతిలో ఉంది ప్లాన్ అంతా. వాళ్ళు ముస్లిమ్స్ చేత మనని తొక్కించి వాళ్ళు ఏం నేర్పించదలుచుకున్నారో మన జెనెటిక్ కోడ్‌లోకి వచ్చేసింది.


మహమ్మద్ గజనీ ద్వారా దేవాలయాల ధ్వంస కార్యక్రమం ఋషుల ప్రణాళిక అంటే మీకు ఆశ్చర్యం వెయ్యొచ్చు. కాని ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఒక మహాభారతం నిర్మించాలీ అంటే, మహాభారత యుద్ధం కాదు. ఒక మహాభారతం నిర్మించాలీ అంటే ముందు ఈ భారతం పోవాలిగా! పునాదులు వేసుకోవాలిగా! దాని తర్వాత ఇంగ్లీష్ వాళ్ళు ఎందుకు రావాల్సివచ్చింది? ఎవరికైనా మీలో ఇంట్రస్ట్ ఉంటే దాని గురించి ఆలోచించుకోవల్సుంటే ఇ.కె. గారి ప్రాక్-పశ్చిమాలు చదవండి.

అదైపోయింది, ఆ తతంగాలు అయిపోయాయి, ఇటీజ్ ఫినిష్డ్. మనము స్వాతంత్ర్యం వచ్చాక ఈ 50 ఏళ్ళు రఫ్‌గా, రెస్ట్ తీసుకున్నాం. ఎంచేతంటే ఇంక ఋషుల చేతిలో లేదు అది. మీరు ఆ స్థితిలోకి వెళ్ళటం అనేది మీ సాధన వల్ల వస్తుంది తప్ప ఋషుల అనుగ్రహం వల్ల రాదు. ఇది వరకు హిమాలయాలలో, గురుకులాలలో సాధకుల యొక్క అధికార ప్రవృత్తినిని కొలిచి సాధనలు ఇచ్చేవారు. ఆ ఒక్కరికో, ఇద్దరికో సాధన ఫలించేది కూడా. కాని ఇప్పుడు మొత్తం మానవజాతికి ఆ అధికారం ఉన్నది.

అంచేత నిర్ణయం మీద.

# గురుసత్తా

## గురు చేతనత్వము యొక్క అవగాహన



భారతీయ ఆత్మవిద్యను అందరికీ అందించేటటువంటి మార్గదర్శకులను గురువులు అంటారు. ఈ గురు చేతనత్వము సర్వత్రా వ్యాపించి ఉన్న సత్తాయే. ఇది జాగ్రద, స్వప్న, సుషుప్తి అవస్థలకు అతీతంగా ఉన్న నిర్వికార, త్రిగుణాతీత, త్రికాలాతీత అఖండ, అద్వైత స్థితి. ఈ స్థితిని వర్ణిస్తూ మాండూక్యోపనిషత్ -

*శాంతం శివమద్వైతం చతుర్థం మన్యంతే సఆత్మా సవిజ్ఞేయః*

**శాంతుడు, శివుడు, అద్వైతుడు, అతడే తురీయుడు.**

పతంజలి యోగశాస్త్రంలో దీనినే



*క్లేశ, కర్మ విపాక ఆశయైః అపరామృష్టః పురుష విశేషః ఈశ్వరః*

**క్లేశమును కలుగచేయు అవిద్యాదులు, పుణ్యకర్మలు, పాప కర్మలు, మిశ్ర కర్మలు, బ్రాహ్మణత్వ దేవత్వాది జాతులు, జనన, మరణములు, దీర్ఘకాలము జీవించుట, ఇంద్రియ భోగాదులు, సుస్థిరములుగా సూక్ష్మములుగా ఉన్న సంస్కారములు. ఇవి ఏవియు లేనివాడు ఈశ్వరుడు. ఇందువలన పురుష విశేషుడు ఈశ్వరుడు నిత్యముక్తుడు.**

*తత్ర నిరతిశయం సార్వజ్ఞబీజమ్*

**ఈశ్వరుడని వచించుటకు సర్వాతిశయమైన సర్వజ్ఞత్వమే కారణము. ఈశ్వరుడే సర్వజ్ఞుడు. ఈ సర్వజ్ఞత్వమే ఈశ్వరత్వమునకు కారణము. ఈశ్వరుని సర్వజ్ఞత్వము, విజ్ఞానము నిరతిశయమైనది. అట్టి జ్ఞానము మరియొకరి యందును లేదు. ఇది ఈశ్వరుని యందు ఉన్నది. ఇట్టి నిరతిశయ సర్వజ్ఞత్వ జ్ఞానమే ఈశ్వర లక్షణము.**

*సహపూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్*

**సృష్టి యొక్క మొదట ఉత్పన్నులైన బ్రహ్మాదులు కూడా మాసములు, ఋతువులు, సంవత్సరములు మొదలగు వాటి రూపమైన కాలముచేత పరిఛిన్నులగుచున్నారు. కాని గురువునకు కాలములో పరిఛిన్నత లేదు.**

*తస్య వాచకః ప్రణవః*

**ఆ ఈశ్వరునకు ప్రణవమే అనగా ఓంకారమే పేరుగా (బోధకముగా) ఉన్నది.**



## 'అ'కారం - జాగ్రదావస్థ

***'అ'కారం అర్థమయితే జాగ్రదావస్థ మొత్తం అర్థమయి పోతుంది. అక్షరాణాం అకారోస్మి.***

జాగ్రదావస్థను పట్టించుకోకుండా ఏం జరిగినా పరవాలేదు అనే ఉదాసీనత ఉండకూడదు. లక్ష్యాన్ని చేరుకునే విధానంలో మాత్రం పట్టింపు ఉండకూడదు. అవసరమైతే ప్రాణాలుతీసో, లేదా ఇంకో మార్గంలో అయినా లక్ష్యాన్ని చేరుకోవాలి. జాగ్రదావస్థలో మీరు అనుకున్న ప్రతీది పొంద గలగాలి.

జాగ్రదావస్థలో శ్రీకృష్ణుడు పొందలేనిదికాని, సాధించలేనిది కాని ఏమీ లేదు. సాందీపని మహర్షిని గురుదక్షిణగా ఏమివ్వమంటారు అని అడిగాడు. నాకేం అక్కర్లేదు అన్నాడాయన. విచారంగా కూర్చున గురుపత్నిని అడిగి, చనిపోయిన సాందీపని మహర్షి బ్రతికించి తీసుకువస్తాడు.

---

**మీరు కూడా చచ్చిపోయిన వాడిని బ్రతికించగలుగుతే అప్పుడు 'అ'కారంలో మీకు కంట్రోల్ ఉన్నట్లు.**

---

సూర్యోదయ, సూర్యాస్తమయవేళల్లో చేసే మెడిటేషన్‌లో 21 సార్లు ఓంకారం చేస్తూ మనము రాయిగా ఉన్నప్పటినుండి ఇప్పటి వరకు ఉన్న మొత్తం జాగ్రదావస్థను అవగాహన చేసుకోవటానికి ప్రయత్నించాలి. ప్రతీ సంవత్సరం స్టూడెంట్స్‌కి చెప్తాన్నా, కొన్ని సబ్జెక్ట్స్‌ని ముందుగా మళ్ళీ ప్రిపేర్ అవకుండా చెప్పలేం. మరి 21 సార్లు ఓంకారం చేస్తాన్నప్పుడు మీకు ఏం గుర్తుకువస్తున్నాయి? గుర్తుకు రావటం అంటే మీరు రాయిగా ఉన్నప్పుడో, చెట్టుగా ఉన్నప్పుడో, జంతువుగా ఉన్నప్పుడు ఆ సంఘటన జరిగినప్పుడు ఎలా ఫీలయ్యారో ఇప్పుడు అలాగే ఫీలవ్వాలి.



సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం, ఈ నాలుగు కలిస్తే వచ్చే మహాయుగాలులాంటి 71 మహాయుగాలలోని జాగ్రదావస్థ, ఇప్పుడున్న సృష్టే కాకుండా, ఈ సృష్టికి ముందున్న సృష్టిలోని జాగ్రదావస్థ, ఈ మొత్తం జాగ్రదావస్థ "అ"కారం.

ఈ మొత్తం జాగ్రదావస్థని 21 సార్లు ఓంకారంలో అర్థం చేసుకోవాలి.

## 'ఉ'కారం - స్వప్నావస్థ

ఉకారం అంటే స్వాప్నికజగత్తు, డ్రీమ్‌స్టేట్. మన డ్రీమ్‌స్టేటే కాకుండా, సామూహిక డ్రీమ్‌స్టేట్ మీద ఆధిపత్యం ఉండాలి. అమెరికాలో ఉన్న మీ ఫ్రెండ్ కలలోకి వెళ్ళి అతనికి కావలసినవి చెప్పి, మళ్ళీ మీరు జగ్రదావస్థలోకి వచ్చి నేను అతనికి కలలో ఇలా చెప్పాను అని చెప్పగలగాలి. సామూహిక డ్రీమ్‌స్టేట్ అంటే మనుష్యులదే కాదు, జంతువులు, చెట్లు డ్రీమ్‌స్టేట్స్ ఇవన్నీ కలిపి ఉండే స్థితి.

షిర్డీసాయి గోడ మీద అరుస్తాన్న బల్లిని చూసి, అహ్మదాబాద్ నుంచి దాని చెల్లెలు వస్తాంది అని ఆనందంతో అరుస్తాంది అని చెప్తే అక్కడున్న వాళ్ళు ఆ మాటని అంతగా పట్టించుకోరు. కాని కొంతసేపట్లో అహ్మదాబాద్ నుంచి వచ్చిన కొంతమంది షిర్డీసాయి దగ్గర వాళ్ళు తెచ్చిన మూటలేవో విప్పితే అందులోంచి బల్లి బయటపడుతుంది. ఈ విషయాన్ని షిర్డీసాయి

ముందుగా చెప్పటానికి కారణం ఈ ఉకారం మీద ఆధిపత్యమే. రామకృష్ణ పరమహంస తనకు చీమల భాష అర్థమవుతోంది అని చెప్పేవాడు.

---

**సామూహిక డ్రీమ్‌స్టేట్ మీద ఆధిపత్యం వస్తే చెట్ల భాషలు, జంతువుల భాషలు కూడా అర్థమవుతాయి. ఈ విధమైన శక్తి మీకు వస్తే ఉకారం మీద ఆధిపత్యం వచ్చినట్లు.**

---

ఆధ్యాత్మికతలో అడ్జస్టమెంట్స్ పనికిరావు. మీరు ఏదైనా అన్నారంటే అది జరిగితీరాల్సిందే.

ముకుందుడు (పరమహంస యోగానంద) కాలేజికి వెళ్ళటం మానేసి, యుక్తేశ్వరగిరి ఆశ్రమంలో కూర్చుంటాడు. ఈలోగా పరీక్షలు వస్తాయి, ముకుందుడికి తను పాసవుతాననే నమ్మకం ఏమాత్రం లేదు. నువ్వేం కంగారు పడకు ముకుందా, సూర్యచంద్రులయినా గతి తప్ప వచ్చునేమోకాని, నువ్వు మాత్రం గ్యారంటీగా పాసవుతావు అని యుక్తేశ్వరగిరి చెప్తాడు. సరే, ముకుందుడు పాసయివుతాడు, ఆ విషయాన్ని యుక్తేశ్వరగిరితో చెప్తే, సూర్యచంద్రుల గతిని మార్చటం కంటే నిన్ను పాస్ చేయటం తేలికని నిన్నే పాస్ చేశాను అని అంటాడాయన.

సూర్యచంద్రుల గతిని కూడా మార్చవచ్చు. కొన్ని విశేష కారణాల వలన సతీ అనసూయలాంటి వాళ్ళు అలాంటి పనిచేశారు. అంత శక్తి రావాలి.

**సూర్యుడు, చంద్రుడ్ని ఆపగలిగేస్థితి ఉకార స్థితి.**

## మకారం:

నిద్రావస్థ. బ్లాంక్ స్థితి. కాని అందరి బ్లాంకస్థితులు ఒకటికాదు. నా బ్లాంక్ స్థితిలోంచి రామకృష్ణ వస్తే, రాహుల్ బ్లాంక్ స్థితి నుండి రాహుల్ వస్తాడు. కాని కంప్లీట్ బ్లాంక్ స్థితిలోకి వెళ్ళగలుగుతే, నేను ఇంకొకరిలోంచి బయటకి వస్తాను. దీనినే పరకాయ ప్రవేశం అంటారు. పరకాయ ప్రవేశానికి బేసిస్ ఏమిటంటే కంప్లీట్‌గా బ్లాంక్‌గా అయిపోవాలి.

మెడిటేషన్‌లో మీ యొక్క కారణస్థితి (మకారం)కి వెళ్తారు. ఈ స్థితిలో రాయిగా ఉన్నప్పుడు, వృక్షంగా ఉన్నప్పుడు, జంతువుగా ఉన్నప్పుడు ఎలా ఉన్నారో మీకు తెలియాలి.

---

**రాయిలో పరాకాష్ట స్థితి నవరత్నాలు. ఈ జిమ్స్ స్థితికి వస్తే తప్ప వృక్షాలుగా మారరు.**

**వృక్షస్థితిలో పరాకాష్ట నవధాన్యాలు.**

**జంతువులలో మాత్రం మూడింటి మీద మాత్రమే స్టైస్ చేస్తాం. ఆవు, ఏనుగు, గుర్రం.**

---

పూర్వకాలంలో సింహం మీద కూడా స్ట్రెస్ చేసేవారు, ప్రస్తుతం ఎందుకో వాటి మీద స్ట్రెస్ చేయట్లేదు. ఇవి కాకుండా లేడి మొదలైనవి మొత్తం ఇక్కడ కూడా 9 ఉంటాయి. నవో నవో భవతి. తొమ్మిది తొమ్మిదిగా వెళ్తాయి.

వీటి గురించి తెలుసుకుంటే డైమండ్‌స్థితి నుండి వచ్చిన వాడు డైమండ్‌ని ఉపయోగించుకుంటే వాడికి ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. అలాగే వృక్షస్థితిలో కూడా నవధాన్యాలలో ఏదో ఒకటి అయివుంటాడు. దాన్ని ఉపయోగించుకోవాలి. సింహం స్థితిలో నుండి వచ్చిన వాడు ఆవు స్థితి నుండి వచ్చిన వాడితో లింక్స్ పెట్టుకుంటే వాళ్ళ వ్యవహారం నజావుగా సాగదు. ఈ విధంగా అవగాహన తెలుసుకోవాలి. దీనికి అస్ట్రాలజీ బేక్‌గ్రౌండ్ ఉపయోగపడుతుంది.



**డైమండ్ నుంచి వచ్చిన వాళ్ళు ఫస్ట్ రేకి చెందిన మాస్టర్ అవుతారు. వీళ్ళనే మనువు అంటారు.**

**పెరల్ (ముత్యం) నుంచి వచ్చిన వాళ్ళు సెకండ్‌రే మాస్టర్స్, వీళ్ళని భోదిసత్వుడు, వరల్డ్ టీచర్ అంటారు.**

**కోరల్, పగడం నుంచి వచ్చిన వాళ్ళు థర్డ్‌రే మాస్టర్స్, మహాచౌహాన్‌లు అంటారు.**

**పచ్చకి సంబంధించిన వాళ్ళు ఫోర్త్ రే మాస్టర్స్. మెర్క్యురి, బేలన్స్ చేసేవాళ్ళు, తులారాశి.**

ఇలా తొమ్మిది ఉంటాయి. కాని ప్రస్తుతం మనం ఫిఫ్త్ రూట్‌రేస్‌కి సంబంధించిన వాళ్ళం కనుక 5 ప్లస్ రెండు చాయా రేస్ కలిసి ఏడు మాత్రమే భూమికి వర్తిస్తాయి. మనకంటే పరిణామక్రమంలో అడ్వాన్స్‌లో ఉన్న శుక్రగ్రహానికి మొత్తం 9 వర్తిస్తాయి.

ఈ తొమ్మిది రకాలైన సిస్టమ్స్ సూర్యుడు ద్వారా కంట్రోల్ అవుతాయి. సూర్యుడు మినహా మిగతా 8 గ్రహాలలో మనం వసిస్తాం కనుక వాటిని అష్టవసువులు అంటారు. ఈ సోలార్ సిస్టమ్‌ని దాటి పైకి వెళ్ళాలంటే మీరు కూడా సూర్యుడు స్థాయికి ఎదిగి ఆపై స్థాయిల్ని అర్థం చేసుకోవాలి.

ఈ సోలార్ సిస్టమ్‌కంటే అడ్వాన్స్‌గా ఉన్న సిస్టమ్స్‌లోకి వెళ్ళే వాళ్ళని నారదుడు అంటారు. నారదుడు ఒక్కడే ఉండడు. అది ఒక స్థితి.

ఈ ఇంట్రడక్షన్ క్లాసులో ప్రస్తుతం మీకు అవగాహన అవుతోన్న విషయాలే కాకుండా అనేక విషయాలు చెప్పబడ్డాయి. వీటిని మీరు మననం చేసుకుంటూవుంటే అవి మీకు భోదపడి సోలార్ ఎనర్జీలోకి ప్రవేశించగలుగుతారు. ముందు వీటిని బాగా మథించి, మీకు తట్టిన అనేక క్రొత్త విషయాలను పట్టికలుగా వేసుకోండి.

స్వస్తి.

## మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి
## ఆడియో కేసెట్స్ లైబ్రరీ మరియు సేల్స్

**ఆడియో కేసెట్స్ లైబ్రరీ**

**లైబ్రరీ డిపాజిట్ రు. 100.00** చెల్లించి ఈ దిగువ అడ్రసు నుండి మాష్టారి కేసెట్స్ పొందవచ్చును.


Mr. K. Srinivas (Rahul) &
Smt. B. Arunsree,
Srinilayam, Plot No.1, Andhra
Bank Colony, Dilsikh Nagar,
Hyderabad - 500 036, A.P.

**కేసెట్ వెల: రు. 20.00 (పోస్టేజ్ అదనం)**

మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు వేదాలు, ఉపనిషత్తులు, గాయత్రీ మంత్రము, గురుతత్వము, యజ్ఞవిద్య, అగ్నివిద్య, గురు పరంపర, సృష్టి నిర్మాణము, సూర్యవిజ్ఞానము, అరవిందుని సావిత్రి, సీక్రెట్ డాక్ట్రిన్, పతంజలి యోగసూత్రాలు, పురుషసూక్తము, శ్రీసూక్తము, మంత్రపుష్పము, భగవద్గీత, భాగవతం మొదలైన అనేక విషయాలపై 1000కి పైగా ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కేసెట్స్ కొరకు ప్రక్కనున్న అడ్రసును సంప్రదించగలరు.

**కేసెట్స్ వి.పి.పి. ద్వారా పంపించబడతాయి. వి.పి.పి. చార్జెస్ సుమారు రు. 20.00లు అదనంగా అవుతాయి.**

# వాస్తు విజ్ఞానంలో ప్రాథమిక విషయాలు




**వాస్తు యొక్క ప్రభావాన్ని అర్థం చేసుకోవాలి అంటే మీరు వాస్తు ఫండమెంటల్సని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.**

చాలామంది అంటారు, మరి మేము అద్దె ఇళ్ళల్లో ఉంటున్నాం కదా! మీ అంత అదృష్టవంతులు ఎవరూ లేరు. స్వంత ఇల్లు ఉన్నవాళ్ళు అయితే మార్చుకోలేరుకాని, మీరు తపామని ఇల్లు మార్చేసుకోవచ్చు.



## ఋణానుబంధం

**బాహ్యజగత్తులో ఉన్న ప్రతి పరిస్థితి మరియు సంబంధము ఋణమును తీర్చుకోవడం మాత్రమే అని మరువకూడదు. అప్పు తీసుకున్నవాడికి, అప్పు ఇచ్చిన వాడికి ఉన్న సంబంధమే బాహ్యజగత్తులో ఉన్న ప్రతి సంబంధము.**

కుటుంబములోని సంబంధాలైనా, సమాజం వల్ల ఏర్పడిన సంబంధాలైనా, స్నేహితుల సంబంధమైనా, ప్రతీ బాహ్యసంబంధము ఖచ్చితంగా ఋణానుబంధమే.

అప్పు తీర్చిన తరువాత ఏ విధంగా అప్పు తీసుకున్న వాడితో మరి ఏ విధమైన సంబంధం, బాధ్యత ఉండదో, అదే విధంగా బాహ్యజగత్తులో ప్రతీ సంబంధం అప్పు తీరిన తరువాత సంబంధంగా ఉండదు. ఉంచుకోవాలన్నా ఉండలేదు. ఆ సంగతి గుర్తించి దేశ కాల పరిస్థితులను, బంధాలను పట్టించుకోకుండా భగవంతుడు మనకిచ్చిన జ్ఞానాన్ని ఉపయోగం చేసుకుని ఎక్కడ, ఎప్పుడు, ఎవరితో ఎలా ఉండాలో అలా ఉండగల్గడం వల్ల ఋణానుబంధాలు సత్వరంగా తీరుతాయి.

**అహంకారము, మమకారము ఈ ఋణానుబంధం తీర్చుకోవటానికి అడ్డంకులు.**

కేవలం గురుచేతనత్వం మీద మమకారం పెంచుకుంటూ, గురుచేతనత్వంకి (మనలో ఉన్న జాగ్రద, స్వప్న, సుషుప్తి, తురీయాతీత స్థితి) మనలోవున్న తురీయాతీతస్థితికి సమర్పణ చేస్తూ బాహ్యజగత్తులో మనకిచ్చిన పాత్రను మాత్రమే (మనతో పాటున్న వారిని అలా జీవించమని అడగకుండా) జీవించగల్గితే ఏ బాధ ఉండదు.

**మనం నిర్ణయాలు తీసుకోము. జరుగుతున్నదానికి తల వంచుతాము.**

కాని ఈ సంఘటనలన్నీ గురుసత్తా సమక్షంలో జరుగుతున్నాయని మరువరాదు. జీవితంలో మన మార్గంలో వచ్చిన ప్రతి వ్యక్తి, ప్రతి పరిస్థితి ప్రతీ వస్తువూ ఋణానుబంధమే. లక్ష రూపాయల అప్పు అయినా అప్పే. అయిదు రూపాయల అప్పయినా ఋణానుబంధం ఋణానుబంధమే.

ఈ ఋణానుబంధ స్థితినే ముక్తి అని ఋషులు పేర్కొన్నారు. దానికి వక్ర వివరణ ఇచ్చి జన్మరాహిత్యాన్ని కోరుతూ అర్థం లేని అనర్థాలకు రాచబాట వేసుకుంటున్నారు. అసలు ఉన్నదే అద్వైతస్థితి అయినప్పుడు ఇంక ముక్తి ఎందుకు?

**కాని ఋణానుబంధాలు పూర్తిగా తీర్చుకోనంత వరకు అద్వైతస్థితిలో ఉండటం అసంభవం. గురుసత్తాను స్పృశించటం అసంభవం.**

అందువల్ల ప్రతి వ్యక్తి తన కుటుంబ సంబంధాలను, అనగా భార్య - బిడ్డలు, ఆడపడుచు - వదినలు, బావ - మరుదులు, మనుమలు అనే బాహ్య సంబంధాలు ఋణానుబంధాలని ముందుగా గుర్తించాలి.

ప్రకృతి, ఋణం తీరిపోయిన తరువాత ఎవరినీ దగ్గరగా ఉండనీయదు. ఉంచదు. ఏ బంధమూ ఉండదు. మన ఇష్టాయిష్టాలతో ప్రమేయం ఉండదు.

మనం చేయగలిగే ఇవ్వగలిగే ప్రతీ సహాయం ప్రతీ బంధంలో చొప్పించగలిగితే ఋణానుబంధం తీరిపోతుంది. తరువాత వారు కలసివుందా మనుకున్నా ఒక్క క్షణం కూడా ఉండలేరు.

---

**ఋణం తీరనంత వరకు ప్రకృతి సాధ్యమైనంత వరకు ప్రతి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహాన్ని ఋణానుబంధం తీరే వరకు దగ్గరలో ఉంచుతుంది.**

---

చిన్నతనములో తీర్చుకోవలసిన ఋణానుబంధాలు తీర్చుకోనప్పుడు మళ్ళీ జన్మలలో ఆ ఋణాలు, ఋణానుబంధాలు తీర్చుకొనుటకు కావలసిన ఏర్పాట్లు కూడా ప్రకృతే చేస్తుంది.

అందువల్ల ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వారు, గురుసత్తా అనుగ్రహం కోరుతున్న సాధకుడు పిచ్చిగా ఋణానుబంధాలు గురించి ఆలోచించకుండా ఏ రోజుకారోజు ఏర్పడిన సంబంధాలను బట్టి (స్నేహితులు కావచ్చు, పూర్వ పరిచితులు కావచ్చు, ఇది వరకు సంబంధంలేని వారు కావచ్చు, ఆ రోజే పరిచయమైన వారు కావచ్చు) పరిపూర్ణ ప్రేమతో అవగాహనతో ఋణవిముక్తులు కావటానికి ప్రయత్నించాలి.

నేను ఎక్కువ సేవ చేస్తున్నాను, ఋణం పెరుగుతోంది, ఎక్కువ పనిచేస్తున్నాను, ఎక్కువ ఋణం పెరుగుతోంది, దానివల్ల ఋణగ్రస్తుడిని అవుతానేమో అనే పిచ్చి ఆలోచన వస్తుంది.

---

**ఋణం తీరిపోతే ఒక్క క్షణం కూడా కలిసి ఉండరు. భౌతిక సంబంధాలు ఉండవు. అందువల్ల మీకు నచ్చినా, నచ్చక పోయినా బంధమున్నది అంటే మీరు ఋణ విముక్తులు కాలేదు!**

---

## సమభావము

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః (గీత 5-18)

విద్యా, వినయము కలిగియున్న బ్రాహ్మణుని యందు, గోవుయందు, ఏనుగుయందు, కుక్కమాంసము వండుకొని తిను చండాలుని యందు సమదృష్టి కలవారు జ్ఞానులు అని చెప్పబడుదురు.

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ (గీత 2-38)

సుఖదుఃఖములందును, లాభనష్టములందును, జయాపజయములందును సమబుద్ధి కలిగి సంసిద్ధుడుగా ఉండవలెను.

యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే (గీత 2-48)

ఓ అర్జునా! నీవు యోగనిష్ఠయందుండి సంగమును త్యజించి కార్యము ఫలించినను, ఫలించకపోయినను సమానముగా ఉన్నవాడవై కర్మలను చేయుము. అట్టి సమభావమే యోగమనబడును.



మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే (గీత 18-65)

నాయందు మనస్సును ఉంచుము. నా యెడల భక్తి గలిగియుండుము. నన్నారాధించుము. నాకు నమస్కరింపుము. అట్లు చేసెదవేని నీవు నన్నే పొందగలవు. నీవు నాకు ఇష్టుడవైయున్నావు. కాబట్టి యదార్థముగా ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (గీత 18-66)

సర్వధర్మములను విడిచిపెట్టి, నన్నొక్కని మాత్రము (గురుచేతనత్వము) శరణు పొందుము. నేను సమస్త పాపములనుండియు నిన్ను విముక్తునిగా చేయుదును.

పైన చెప్పిన విద్యుత్తు ఉపకరణాలను గుర్తుతెచ్చుకుని బాహ్యజగత్తులో కనిపిస్తున్న ప్రతీ చిన్నకణమునుండీ బ్రహ్మాండము వరకు అన్నీ ఆ తురీయస్థితి లేక అద్వైత చేతనత్వ స్థితి లేక గురుసత్తా స్థితి నుంచి ఉద్భవించిన తరంగాలే అని గుర్తుంచుకోవలెను.

కాలి వ్రేలికి పెట్టుకున్న మట్టెలయినా, చేతి వ్రేళ్ళకు పెట్టుకునే ఉంగరాలయినా, శిరస్సుపైన పెట్టుకునే చింతామణి నగ అయినా (నాగరము లేక రాగిడి) అంతా బంగారంతో చెయబడినవే. కాలికి పెట్టుకున్నాం కదా అని ఆ మట్టెలను బయటపారేయం. జాగ్రత్తగా లాకరులోనే శిరస్సున అలంకరించుకునే బంగారపు నగలతో పాటుగా దాచిపెడతాము.

**ఏ విధమైన బంగారపు వస్తువులనైనా చూచి గౌరవిస్తున్నట్లే బాహ్యజగత్తులోని ప్రతిదాన్ని గురుసత్తా యొక్కస్వరూపంగానే దర్శించాలి.**

కాని కాలికి పెట్టుకునే నగను శిరస్సున ధరించరు. బాహ్యపదార్థ స్వరూపమును అవసరాన్ని బట్టే ఉపయోగిస్తాము. ఇంతే తప్ప దారిలోని కుక్కలో దత్తుని చూసి మన మానవులలోనే శత్రువుని దర్శిస్తూ ఈసడించుకోవడం సమదృష్టి ఎలా అవుతుంది?

ఋణభారం వల్ల (ఋణానుబంధం) ఒకొక్కసారి సంబంధబాంధవ్యాలు మనస్సుకి బాధకల్గించేవిగాను, ఆనందం కల్గించేదిగాను ఉంటాయి. అయినా ఈ సమదృష్టిని పొనివ్వరాదు. శ్రీరామకృష్ణ పరమహంసగాని, షిరిడీసాయిగాని, ఇతర ఏ గురుసత్తాల యొక్క జీవితాలలో అయినా ఇతరుల బాధల యొక్క చిహ్నాలు వారి శరీరం మీద కనిపించేటట్లు చేయడం ఈ సమత్వము పొందిన వారికి గుర్తు.

---

**తమ మాటలచే, చేతలచే ఇతరులను హింసిస్తూ సమదృష్టి కలవారమని చెప్పుకునే వారెందరో!**

---

ఋణానుబంధమును తీర్చుకొనుటకు కష్టమిచ్చేటట్లు ప్రవర్తించుచూ, అది మన క్రోధాన్ని, అహంను చూపించేది కాకూడదు.

క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి (గీత 2-63)

మనుజుడు శబ్దాది విషయములను చింతించుట వలన దానియందు అతనికి కోరిక జనించుచున్నది. కోరిక వలన కోపము. కోపము వలన అవివేకము. అవివేకము వలన మరుపు. మరుపు వలన బుద్ధి నాశము క్రమముగా సంభవించుచున్నది.

ఇక్కడ మనకు భగవద్దత్తమైన ఇంటలిజెన్స్, తెలివితేటలను పరిపూర్ణముగా ఉపయోగించు కోవాలి.

*ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి*
*స్థిత్వాఽస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి* (గీత 2-72)

నిర్విషయస్థితిని గురించి, బ్రహ్మ సంబంధమైన స్థితిని గురించి భగవద్గీత చెప్పుచున్నది. బ్రాహ్మీస్థితిని పొందినవాడు విమోహము చెందలేడు. అంత్యకాలమునందు కూడ ఇట్టి స్థితియందు ఉన్నవాడు బ్రహ్మానందరూప మోక్షమును బడయుచున్నాడు.

*తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మరయుధ్యచ* - ఎల్ల కాలములలో ఆ చేతనత్వము యొక్క జ్ఞప్తిని ఉంచుకోవలెను. అంతేకాని నిర్ణయాలు తీసుకొనే స్థాయి నీకు లేదు గనుక, నీవు నిర్ణయించుకోవద్దు. నీకున్న వ్యక్తిగత తెలివితేటలతో అవసరమైన నిర్ణయాలు తీసుకుంటే వాని లాభాలాభాలకు నీవే భాద్యుడవుగా ఉండాలే తప్ప ఇతరులను భాద్యులను చేయకండి.

*మానావమానయోస్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః*
*సర్వారంభపరిత్యాగీ గుణాతీతః స ఉచ్యతే॥* (గీత 14-25)

సుఖదుఃఖములందు, సన్మానము అవమానమునందు, శత్రుమిత్రులందు సమభావము కలిగి, సమస్త కార్యములందు కర్తృత్వ బుద్ధిని వదులువాడు సమభావము కలిగినవాడు.

## సమర్పణ

*యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్*
*యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్* (గీత 9-27)

ఓ అర్జునా! నీవేది చేసినను, తినినను, హోమమొనర్చినను, దానము చేసినను, తపస్సు చేసినను దానిని నాకర్పించుము.

*అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే*
*తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్* (గీత 9-22)

ఎవరు ఇతర భావములు లేనివారై, నన్ను గూర్చి చింతించుచూ, ఎడతెగక ధ్యానించుచున్నారో, ఎల్లప్పుడూ నాయందే నిష్ఠ కల్గియున్నారో అట్టి వారి యొక్క యోగక్షేమములను నేను వహించుచున్నాను అని గురుచేతన ప్రతిజ్ఞ చేసియున్నది.

భగవద్గీతలో సమర్పణ యొక్క స్థితిని గురించి చెప్పబడియున్నది.

*చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః*
*బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ* (గీత 18-57)

సర్వకర్మలను వివేకయుక్తమగు బుద్ధి చేత నాయందు సమర్పించి నన్నే పరమ ప్రాప్యముగా ఎంచినవాడవై చిత్త ఏకాగ్రతతో కూడిన తత్వవిచారణను (ధ్యాన) అవలంభించి ఎల్లప్పుడు నాయందే చిత్తమును నిల్పుము.



*మచ్చిత్తః సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి*
*అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి* (గీత 18-58)

నాయందు చిత్తమును చేర్చిన వాడవైతివేని నా అనుగ్రహమువలన సమస్త సాంసారిక దుఃఖములను దాటగలవు. అట్లుగాక అహంకారము వలన నా ఈ వాక్యములను వినకుందువేని చెడిపోదువు.

సాధకుడి యొక్క మానసికస్థితి

*నష్టో మోహః స్మృతిర్లబ్ధ్వా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత*
*స్థితోఽస్మి గతసందేహః కంష్యే వచనం తవ* (గీత 18-73)

ఓ శ్రీకృష్ణా! నీ అనుగ్రహము వలన నా అజ్ఞానము నశించినది. జ్ఞానము కలిగినది. సంశయములు తొలగినవి. ఇక నీ ఆజ్ఞను నెరవేర్చెదను అన్న మానసిక స్థితి సమర్పణకు పరాకాష్ఠ.

శ్రద్ధ, సబూరితో ఋణానుబంధాన్ని తీర్చుకుంటూ సమదృష్టి కల్గిన సాధకులు సమర్పణాభావాన్ని అభ్యాసంలోకి తెచ్చుకోవాలి.

భాగవతము సమర్పణా సాధకుని యొక్క మానసికస్థితిని ప్రహ్లాదుని యొక్క మానసికస్థితిగా ఈ విధముగా అందించియున్నది.

*పానీయంబులు ద్రావుచున్, గుడుచుచున్, భాషించుచున్, హాసలీ*
*లానిద్రాదులు సేయుచుం, దిరుగుచున్ లక్షించుచున్ సంతత*
*శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాదసం*
*ధానుండై మఱచెన్ సురారి సుతుడేతద్విశ్వమున్ భూవరా!*

(భాగవతము 7 - 123)

నీరు త్రాగునప్పుడు, భోజనము స్వీకరించునపుడు, సంభాషణా సమయములలో పరిహాస నిద్రాదులలో, తిరుగుచున్నప్పుడు, చూచుచున్నప్పుడు సతతము శ్రీహరి యొక్క చేతనత్వమునందే మునిగితేలు ప్రహ్లాదుడు ఈ విశ్వమును మరచియున్నాడు.

గురుసత్తాలో లీనమైన, గురుసత్తాకి ప్రాతినిధ్యమైన అనేకమంది గురువులలో ఈ సమర్పణ భావము కనిపిస్తుంది. షిర్డీసాయి ప్రతీ దానికి అల్లామాలిక్ అనేవాడు. కృష్ణ భక్తులు, రామ భక్తులు వారి వారి దేవతలకు వారి యొక్క ప్రతీ కర్మను నివేదించేవారు. రామకృష్ణ పరమహంస అంతా ఆ తల్లే చేయిస్తున్నదనేవారు.

గురు సమర్పిత భక్తులు వారిలో ఉన్న ఆ గురు చేతనత్వ కణము, ఆ అద్వైత స్థితి వారి జీవితాలను పరిపూర్ణంగా నియంత్రిస్తుందని గుర్తించినా గుర్తించకపోయినా, నాస్తికులకైనా ఆ చేతనత్వం వల్లనే జీవితం ఉన్నది. దాన్ని గుర్తించి దాని కనుగుణ్యంగా జీవించటమే ఆస్తికుల ఈ సమర్పణ.

*గురుకృపను సాధించి మన పురాకృత కర్మలను పరిపూర్ణంగా నాశనం చేసి, ఆ అద్వైతస్థితిలో జీవించే సామర్థ్యాన్ని ఇస్తుంది సమర్పణ.*

## వైరాగ్యము

పైన చెప్పిన భావనల ప్రొధి వైరాగ్యము. బాహ్యజగత్తులోని సంఘటనలు, ఆఖరికి తన శరీరంలోని మన క్రియలను కూడ భగవత్ సాక్షీ భావనతో తటస్థంగా చూడగల్గటము వైరాగ్యము.

*శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనై:*
*సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి (గీత 9-28)*

**ఈ ప్రకారముగా కర్మసమర్పణతో కూడిన వాడివై పుణ్యపాపములు ఫలములుగా గల కర్మబంధముల నుండి నీవు విడువబడగలవు, నన్నే పొందగలవు.**

*సమదు:ఖసుఖ: స్వస్థ: సమలోష్టాశ్మకాంచన:*
*తుల్యప్రియాప్రియో ధీరస్తుల్యనిందాత్మసంస్తుతి: (గీత 14-24)*

**సుఖదు:ఖములందు సమభావము కలిగి ఆత్మయందే స్థిరముగా ఉన్నవాడు, మట్టిగడ్డ, రాయి, బంగారము వీని యందు సమబుద్ధి కలవాడు, ఇష్టానిష్టములందు సమభావము కల్గియుండువాడు, ధైర్యవంతుడు, దూషణ, భూషణముల యందు సమదృష్టి కలవాడు విరాగి.**

ఈ మానసికస్థితిలో చేసిన ప్రతి పని యోగస్థితి కర్మయే. అనగా అద్వైతస్థితితో యోగం చెందిన కర్మలే. గురుసత్తాతో యోగం చెందిన కర్మలే. విరాగి ఏ కర్మ యొక్క ఫలితాలను పట్టించుకోడు. ఆ దేశ కాల పరిస్థితులు తనను తన పరిస్థితిని బట్టి ఎలాంటి పనిని చేయించదలచిందో ఆ పనిని భగవంతుని అనుగ్రహము వలన భగవంతుని కొరకే చేస్తున్నాననే భావన పటిష్టమౌతుంది. ఇదే నిజమైన వైరాగ్యం.

అంతే తప్ప (సాధనల పేరుతో) బాధపడటం, ఉప్పులేకుండా తినటం, ఇష్టంలేకున్నా ఇష్టం నటించటం, నటనే తప్ప వైరాగ్యం కాదు.

## దక్షిణ

*ఋణానుబంధం తీర్చుకొనుటకు అతి ఉత్తమ సాధన దక్షిణ.*

ఘనీభవించిన మానవశక్తి స్వరూపం ధనం. కాలమును ధనంగా మార్చుకుంటాం. ఒక నెల పాటు ఉద్యోగం చేసి సంపాదించిన ధనం ఆ వ్యక్తి యొక్క ఒక నెల కాలం అనగా ముప్పైరోజుల కాలానికి సమానము. ఉద్యోగస్తులకి జీవితంలోని ముప్పైరోజుల కాలం, అతని నెలసరి సంపాదనకి సమానం. నెలరోజుల పాటు ఉద్యోగ సంబంధమనే ఋణానుబంధాన్ని ఆ నెలజీతాన్ని ఇచ్చిన ఆ క్షణంలోనే ఆ ఋణం నుంచి ముక్తుడు కావచ్చు. కాని ఈ విజ్ఞానాన్ని సమానంగా అర్థం చేసుకొనే స్థాయిలో లేము.

---

**గురువును భగవంతుని నమ్మని ఈ కాలంలో మొక్కుబడి పేరుతో శిలాకృతి ధరించి, దత్తావతారముగా శ్రీ వేంకటేశ్వరస్వామి వ్యక్తుల ఋణానుబంధాలను తీర్చికొనుటకు ఎంత ఆతృతతో తను ఉపయోగించుకుంటున్నాడో అన్న విషయం కొంచెం లోతుగా అర్థం చేసుకుంటే తెలుస్తుంది.**

---



దుర్గాసప్తశతి ఆ శక్తి అనుగ్రహం పొందటానికి ఇదే కీలకాన్ని దదామి ప్రతిగృణ్ణామి అని తెలుపుతున్నది. గురువులకు గురుస్థాయి వ్యక్తులకు ఇచ్చిన ఈ దక్షిణ, ఋణానుబంధాలు అనుభవించ వలసిన కాలాన్ని చాలా బాగా తగ్గించి వేస్తుంది.

---

**రోజుకి 5 రూపాయలు సంపాదించిన వాడు, ఒక రోజు ఋణానుబంధంగా 5 రూపాయలు దక్షిణ ఇవ్వవలసి వస్తే, రోజుకి లక్ష రూపాయలు సంపాదించే వాడు ఒక లక్ష రూపాయలు దక్షిణగా ఇవ్వాలి.**

---

ఋణానుబంధాన్ని తీర్చుకోవటానికి దక్షిణగా ఒక రోజు ధనాన్ని ఇవ్వవలసివుంటుంది. అందువల్లే దక్షిణను యధాశక్తి ఇమ్మంటారు. అనగా ఎంత జీతం ఇవ్వగలుగుతావో, అంతకు తక్కువ కారాదు. నీ శక్తికి తగినట్లుగానే ఎక్కువ స్థాయిలోనే దక్షిణను ఇవ్వాలి.

తక్కువ దక్షిణ ఇచ్చినప్పుడు లేదా ఇవ్వనప్పుడు నీవు ఋణభారం పెంచుకున్నట్లే. వడ్డీ ఇవ్వక పోతే ఆ పై వడ్డీ పెరిగినట్లే, దక్షిణ ఇవ్వనప్పుడు వ్యక్తికి గల ఋణానుబంధ వడ్డీ కూడా ఋణానుబంధం గానే పెరుగుతుంది.

గురుసత్తా జీవితాలలో షిరిడీసాయి, మెహర్‌బాబా, గురుసమర్థుడు రామదాసు, తులసీదాసు, సూరదాసు మొదలగు వారి జీవితములలో ఈ దక్షిణ యొక్క ఉపయోగ విధానాలు స్పష్టంగా కనిపిస్తుంది. మనం గాబరా పడి ఎక్కువ దక్షిణ ఇస్తున్నామనుకోనక్కరలేదు.

**_దుర్గాసప్తశతిలో చెప్పినట్లు లేదా శివాజీ జీవితంలో చేసి చూపించినట్లు మనకున్నదంతా ఆ గురువుకి దక్షిణగా ఇచ్చివేసి నిత్య జీవితాలకు, మన అవసరములకు తగినంతగా అతి స్వల్ప కోరికలతో జీవించగలిగితే ఆ జీవితమంతా గురు దక్షిణయే._**


పైన చెప్పిన

| | |
|---|---|
| 1. సబూరి, శ్రద్ధ | 2. ఋణానుబంధం |
| 3. సమభావం | 4. సమర్పణ |
| 5. వైరాగ్యం | 6. దక్షిణ |

ప్రతీ గురుసత్తా యొక్క వ్యక్తిగత జీవితములో వారెలా వీటిని సాధించారో వారి శిష్యుల ద్వారా ఎలా సాధించుకున్నారో వారి జీవితాలు అధ్యయనం చేసి పూర్తిగా తెలుసుకోవాలి. అంతేకాక వారి సమాధుల వద్దకెళ్ళి వీలైనంత కాలం సమర్పణ భావంతో చూస్తూ, మళ్ళీ తన నిత్య జీవితానికి తిరిగిరావాలి. ఈ విజ్ఞానాన్ని గురుసత్తా శిబిరాల ద్వారా అందించటానికి సమర్థ గురుసత్తా సమాధుల వద్ద అతి త్వరలో సాధనా శిబిరాలు నిర్వహించబోతున్నాం.

*వివరాలకు:*

సప్తరశ్మి వేద విశ్వవిద్యాలయము, సప్తఋషి ఆశ్రమము,
వేణుగోపాల్‌నగర్, గుంటూరు - 522004.
ఫోన్: 235777



# సోలార్ ఎనర్జీ - ప్రాథమిక విషయాలు

## AN INTRODUCTION TO SOLAR ENERGY



**(23.4.00 ఉ॥ 9.00 - 9.15 వరకు మాష్టారు ఇచ్చిన ఉపన్యాసము ఆధారముగా)**

సోలార్ ఎనర్జీ గురించి మాట్లడుకునే ముందు "ఓం" అంటే మీకున్న అవగాహన ఏమిటో, "ఓం" అనగానే మీకు ఏం స్ఫురిస్తుందో ఒకసారి గుర్తుచేసుకోండి.

భౌతికవిద్యలో పరాకాష్ట డిగ్రీ 21/2 అక్షరాల పి.హెచ్.డి. అదే విధంగా ఆధ్యాత్మిక విద్య యొక్క పరాకాష్ట డిగ్రీ 'అ,ఉ,మ'లతో ఉండే "ఓం". జాగ్రదావస్థ, స్వప్నావస్థ, నిద్రావస్థ(మ) లను దాటిన స్థితి అంటూ ఓంకారం గురించి ఎన్ని కబుర్లు చెప్పుకున్నా, అవి జాగ్రదావస్థను దాటివెళ్ళలేవు. అసలు జాగ్రదావస్థను మనం దాటి వెళ్ళగలిగితేనే కదా మిగతా అవస్థల గురించి ఆలోచించగలిగేది.

---

*చెప్పిన పని చెప్పిన టైమ్‌లో, చెప్పినట్టుగా చేస్తేనే జాగ్రదావస్థలో మనకు కంట్రోల్ ఉన్నట్లు.*

---

సోలార్ వ్యవస్థ గురించి మాట్లాడు కునేటప్పుడు ఇప్పుడు మనం ఎక్కడ ఉన్నాం అనేది ముందు తెలుసుకోవాలి. జాగ్రద, స్వప్న, నిద్రాస్థితులను దాటిన తరవాత మాత్రమే సోలార్ ఎనర్జీ గురించి అవగాహన వస్తుంది. ఈ స్థితినే శ్రీకృష్ణుడు "యేషా బ్రాహ్మీ స్థితిః పార్థా" అంటూ స్థితప్రజ్ఞుని లక్షణాలు చెప్తూ వివరిస్తాడు.



ప్రపంచమంతా పదార్థ నిర్మితాలే (పదము + అర్థము). సృష్టి ఉత్పత్తి అయి కొంతకాలముండి మళ్ళీ ఆ అనంత అద్వైత చేతనత్వములో లయమైపోతుంది. ఈ చేతనత్వమే శివ స్థితి. శాంత స్థితి. ఈ స్థితే సర్వజ్ఞస్థితి, సర్వసమర్థ స్థితి. ఈ స్థితిని చేరుకున్నప్పుడే వ్యక్తి సర్వజ్ఞుడు, సర్వ సమర్థుడు అవుతాడు.

ఆ స్థితిని చేరుకున్న అనేకమంది మహనీయులు ఆ సమాధి స్థితిలోనే ఉండిపోయి, నిరంతరము కాలాతీత స్థితిలో ఉండి ఇప్పటికీ ఎప్పటికీ కూడా మార్గదర్శనం చేస్తూనే ఉన్నారు. కాని వారి మార్గదర్శకత్వాన్ని, వారు అందించే ఆత్మవిద్యను తెలిసికొనుటకు ఎక్కువమంది ప్రయత్నించుట లేదు. వారి సర్వజ్ఞతను, వారి సర్వసమర్థతను ప్రతి వ్యక్తీ సంకుచిత ధోరణిలోనే చూసి ఉపయోగించుకుంటున్నాడు, వాడుకుంటున్నాడు.

---

**ప్రతి గురువు ఏ కాలంలో జన్మించినా కాలాతీత స్థితిలోనే ఉన్నాడు కనక వారు అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ మనకి అందుబాటులోనే ఉంటారు.**

---

వారు కరుణాసాగరులు కనుక, ప్రేమ మూర్తులు కనుక, అద్వైతస్థితిలో ఉన్నవారు కనుక సహజంగానే ప్రతీ ప్రాణి యొక్క చేతనత్వంలోనూ కలసిపోయి ఉంటారు. అందువల్ల ప్రతీ ఆర్తుడికీ వారి సర్వసమర్థమైన (గురు) సహాయం ఖచ్చితంగా లభిస్తుంది.

మరైతే ప్రతీ వ్యక్తికి ఒక సంశయం రావచ్చు.

*ఆ గురు చేతనత్వమే నాలో కూడా ఉన్నప్పుడు, మన ఆర్తిని వారు తమ ఆర్తిగా అనుభవించినప్పుడు మాకు బాధా నివారణ ఎందుకు కల్గలేదు!*

దానికి జవాబు మన చేష్టలే.

సిగరెట్టును త్రాగితే నాశనమౌతావని ఎంత మంది చెప్పినా వినటంలేదుకదా! ఆహార సంయమనం పాటించకపోవటం వల్లనే రోగాలు వస్తున్నాయని తెలిసినా ఆహార నియమం పాటించటం లేదుకదా! కాలాన్ని సద్వినియోగ పరచకపోతే వచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించకపోతే మన కలలు భౌతిక జీవితంలో రూపుదాల్చవని అందరికీ తెలుసు. అయినా ఎంత మంది దానిని అనుసరిస్తున్నారు, శ్రమిస్తున్నారు?

అందువల్ల ఆ అనంత "పురుష చేతనత్వం నుంచి, తురీయ స్థితి నుంచి, పరమ శాంత స్థితి నుంచి, ఓంకారము ద్వారా నిర్వచించబడినటువంటి స్థితినుంచి లేచిన ప్రతి అల ఆ గురుసత్తా నుంచి వచ్చిన అలయే. ఆ స్థితి యొక్క సర్వజ్ఞత్వ శక్తులను ఆ అల కలిగివుంటుంది.



---

**హిమాలయాలలోని ఋషుల ద్వారా గాని, అనేకమంది యోగుల ద్వారా గాని, ప్రపంచ మంతటా అన్ని మతాలలోను ప్రకటింపబడుతోన్న శక్తి ఒక్కటే. ఆ గురుసత్తా శక్తియే. దేశ, కాల పరిస్థితుల బట్టి వారి భాష, శారీరక ధర్మాలు మారవచ్చుగాని, శక్తి ఒక్కటే.**

---

హీటరులో, ఫ్రిజ్‌లో, టీవీలో, కంప్యూటరు మొదలగు అనేక ఉపకరణాలలో పనిచేయించే శక్తి ఆ ఒకే ఒక శక్తియే. ఆ విద్యుత్తే. ఆ శక్తి యొక్క సామర్థ్యంలో ఉపకరణాల సామర్థ్యం వల్ల ఏమీ మార్పు ఉండదు. మార్పులోని తేడాలు ఉపకరణాల యొక్క "కర్మ" మాత్రమే.

ఆ ఉపకరణాలు తమ భౌతిక అవధులు (లిమిటేషన్స్) దాటివేయగలిగితే ఖచ్చితంగా విద్యుత్తు యొక్క సమగ్ర స్వరూపాన్ని సమస్త

స్వరూపాన్ని అర్థం చేసుకోగలవు. అర్థం చేసుకున్నాక ఆ భౌతిక రూపంలోనే ఉన్నప్పటికీ, ఆ విద్యుత్తు యొక్క సమస్త జ్ఞానము ఉంటుంది కనుక, తనకి కావలసిన ఏ ఉపకరణములోకి అయినా వెళ్ళి అనుకూల మార్పు తెచ్చుకోగలదు.

కాని శరీర నిర్మాణంలో విద్యుత్తు ఉపకరణములకు సంబంధించిన లోట్లు లేక లిమిటేషన్స్ ఉండవు. విద్యుత్తు యంత్రాలలో ఒక భౌతిక యంత్రం చేసే పని ఇంకో యంత్రం చేయలేదు. ఉదాహరణకి,

- ఇస్త్రీ పెట్టెలో (ఐరన్ బాక్సు) ఉన్న విద్యుత్తు వేడినివ్వగలదేగాని, చల్లదనాన్ని ఇవ్వలేదు.
- ఫ్రిజ్‌లో ఉన్న విద్యుత్తు చల్లదనాన్ని ఇవ్వగలదుగాని, వెచ్చదనాన్ని ఇవ్వలేదు.
- టీవీలో ఉన్న విద్యుత్తు బొమ్మలను చూపించి, శబ్దాలను వినిపించగలదుగాని, వాటిని రికార్డు చేయలేదు.
- వీసీఆర్ దానిని రికార్డ్ చేయకలదుగాని, టీవీ సాయం లేకపోతే బొమ్మలను చూపించలేదు, శబ్దాలను వినిపించలేదు.

మానవశరీరం ఒక అద్భుతమైనటువంటి రూపకల్పన. ఈ శరీరంలో చతుర్దశ భువనాలు, వాటి సంపూర్ణ నియమావళితో పొదగబడి ఉన్నాయి. ఈ భౌతిక శరీరమనే పిండంలో బ్రహ్మాండమంతా ఇమిడి ఉన్నది. అందువల్ల ఆ అనంత చేతనత్వశక్తి ప్రకటీకరణను ప్రతీ వ్యక్తిగత మానవశరీరం పరిపూర్ణంగా ప్రకటించగలదు.

**అందువల్ల ఆ అనంతంగా వ్యాపించివున్న చేతసత్వం మానవశరీరం నుంచి అన్ని రకాల రూపాలలోనూ వేరు వేరు శరీరాలు ధరించకుండా ప్రకటితమవవచ్చు.**

---

*అందువల్ల ఆధ్యాత్మిక పథంలో పయనించేవారి యొక్క మొట్ట మొదటి లక్ష్యం,*
*ఆ శాంత, సర్వజ్ఞ స్థితిని పొందుట.*

---

అది పొందగలిగితే,
దానికి పరిపూర్ణ సమర్పణ చేసుకొనగలిగితే,
మన వ్యక్తిగత కోరికలను ప్రక్కన పెట్టగలిగితే,

*ఆ గురుసత్తా ప్రతి వ్యక్తిని సంపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దగలదు.*

డాక్టరు దగ్గరకెళ్ళి వేలకు వేల డబ్బు ఖర్చు పెట్టి ఆరోగ్యం పొందుటకు ముందు, ఎలాగ ఆపరేషను స్వయంగా ఇష్టపడి చేయించుకొనే ముందు తీవ్ర వేదన చెందుతాడో, ఆ తరువాత ఎలాగ ఆరోగ్యం సమకూరుతుందో అదేవిధంగా గురుచేతనత్వం మనను సవరించడానికై చేసే తీవ్ర ప్రయత్నమును గుర్తించి, దానికి అనుకూలంగా జీవించాలి. దానిని వద్దు అనకూడదు.

**బాధలను, కష్టాలను వద్దు అనే వాడు ఆత్మవిద్యను నేర్చుకోవడానికి అనర్హుడు.**



# గురు చేతనత్వము

## సాధకుని జీవన విధానము

ఆత్మవిద్యను నేర్చుకోదలచిన సాధకుడు కొన్ని విషయాలను జ్ఞప్తిలో ఉంచుకోవాలి. అవి

1. శ్రద్ధ, సబూరి
2. ఋణానుబంధం
3. సమభావం
4. సమర్పణ
5. వైరాగ్యం
6. దక్షిణ

### శ్రద్ధ, సబూరి

గురువు లేక ప్రకృతి ఇచ్చే తీవ్ర పరిస్థితిని తన వ్యక్తిగత వివేచనా బుద్ధితో మలచుకుంటూ, మారని దానిని భరిస్తూ, నిరంతరం ఆ గురుసత్తా యొక్క ప్రభావాన్ని గుర్తిస్తూ జీవించడాన్నే శ్రీ షిర్డీసాయి 'సబూరి' అన్నారు. ఈ సబూరి వల్ల ఖచ్చితంగా మన జీవితాలలో వచ్చే ఆ గురువు యొక్క అనుగ్రహాన్ని అనుక్షణము గుర్తించగల్గడమే శ్రద్ధ.

మనం అనుకున్నట్లు జరగటం జరిగితే గురు అనుగ్రహం ఉన్నట్లు లేకపోతే గురువు మనని వదిలేశాడనుకోవటం చాలా పొరపాటు. నమ్మకం ఉన్నా లేకపోయినా మనమందరమూ ఆ మహాకాల ప్రవాహంలో కొట్టుకుపోతున్నాము.

**నమ్మకం ఉన్నవాడికి మరియు నమ్మకం లేనివాడికి తేడా ఎక్కడంటే, నమ్మకం లేనివాడు ప్రవాహం వాడిని తీసుకెడుతున్నా వాడి శక్తితోనే వెడుతున్నాననే భ్రమలో ఉంటాడు.**

ఆనందదాయక పరిస్థితులు ఏర్పడితే అవి వాడి ప్రతాపమనుకొని, వాడి మనస్సుకు నచ్చని పరిస్థితులు ఏర్పడినప్పుడు బయటివారి వల్ల, ఇతరుల వల్ల అవి జరిగాయను కొని వారిని దూషిస్తూ అప్పుడు సవ్యంగా చేసు కోవలసిన నిర్ణయాలు తీనుకొనక మరి కొన్త బాధ కు లోనవుతాడు.

బాహ్యపరిస్థితులు, వ్యక్తుల యొక్క కలయిక విడిపోవటం అంతా ఆ మహాకాల ప్రవాహంవల్లే జరుగుతున్నదని గుర్తించిన వాడు, అనగా సబూరిలో ఉన్నవాడు జరిగిన ఏ సంఘటనకి తను బాధ్యుడు కాదు కనుక బాధపడడు. క్రమక్రమంగా కాలాతీత స్థితికి చేరుకుంటాడు.

అనగా గురుసత్తా అనుగ్రహాన్ని పొందినపుడు జీవించే విధానమే మారిపోతుంది.

తన వ్యక్తిగత కోరికలకు సుఖాలకు ఏ మాత్రం ప్రాముఖ్యత ఇవ్వకుండా జరుగుతున్న దానిలో గురుసత్తా కోరిక మేరకు జీవించగల్గడం తరువాత స్థితి. ఈ స్థితిలో,

- చెప్పులు కుట్టుకునేవాడిగా, **(రైదాస్).**
- బట్టలు అల్లుకునేవాడిగా, **(కబీర్).**
- మహారాణిగా. **(మీరా).**
- పల్లెటూరిలో అత్త చేత బాధలు పడే గృహిణిగా, **(సక్కుబాయి).**
- దేశ స్వాతంత్ర్యం కొరకు అతి పిన్న వయస్కుడైన కొడుకును వీపున కట్టుకుని యుద్ధరంగంలో దూకిన వీర వనితగా, **(ఝూన్సీ).**
- అల్ప వయస్సులో ఉన్న బాలురైన తన కుమారులను ధర్మస్థాపన కారణంగా గోడలోనే సజీవంగా పూడ్చివేసినా బాధపడకుండా ఉండిన ధీరుడుగా, **(గురు రంజిత్‌సింగ్).**
- తల్లిదండ్రుల సేవ చేస్తున్నప్పుడు స్వయంగా భగవంతుడే వచ్చినా అతని ఆసనంగా ఇటుక ముక్క పారేయగల్గిన కర్తవ్య పరాయణుడిగా, **(పుండరీకుడు).**
- గురువుకి రాజ్యాన్ని సమర్పించి, ఆ రాజ్యానికి తను కేవలం తను ధర్మకర్త అనుకుని జీవించిన కార్యశీలిగా, **(శివాజి).**
- రాజ్యాన్ని నిర్లిప్తతంగా, ధర్మయుక్తంగా పాలించిన కర్మయోగిగా **(జనక మహారాజు).**

ఇలాగ మన భారతీయ ఆధ్యాత్మికవేత్తలు అనేకమంది భౌతిక జీవితంలో ఎలా జీవించారో అలా **కేవలం గురు అనుగ్రహం మీదనే మనస్సు ఉంచుకొని బాహ్యజగత్తులోని కర్మలను ఆయన అందించిన బాధ్యతగా ఏ రోజుకారోజు పరిపూర్ణంగా శాయిశక్తులా పనిచేయడమే శ్రద్ధ.**

పైన చెప్పిన సబూరి, శ్రద్ధ అలవరచుకున్న సాధకుడు
గురుసత్తా యొక్క పరిపూర్ణ అనుగ్రహం పొందినవాడు.





**ఈ వాస్తులో మీరు గుర్తుంచుకోవాల్సినటువంటి ఈ ప్రాథమిక విషయాలను గుర్తుంచుకోండి.**

తూర్పు వేపు నుంచి సూర్యుడు ఉదయిస్తాడు కదా! సూర్యుడు 12 గంటలు వరకు సృజనాత్మక మైనటువంటి శక్తి కలిగి ఉంటాడు. సృజన.ఇంక 12 గంటలు నుంచి పడమరకి వస్తోన్నంత వరకూ కూడా నెగెటివ్, అంటే సంహారక శక్తి, నెగెటివ్ పవర్.

అంచేత తూర్పు సృజనాత్మక శక్తి, పశ్చిమం ధ్వంసాత్మక శక్తి, మధ్యలో వీటికి సెంటర్ పాయింటు. తూర్పు పాజిటివ్, పశ్చిమం నెగెటివ్.

**దక్షిణం.** దక్షిణ అంటే ఏంటి ఇచ్చేదా, తీసుకునేదా? ఇచ్చేది కదా! అంచేత దక్షిణం వేపు వెళ్తే ఏమవుతుంది? ఇచ్చుకుంటూ ఉండాలి మీరు.

*అంచేత మీకు పేర్లు సవ్యంగా అర్థమవుతే మీరు ఎవ్వరినీ ఏమీ అడగక్కర్లే, మన ఋషులు అంత గొప్పవాళ్ళు.*

**ఉత్తరం.** ఉత్తరోత్తరా, భవిష్యత్తులో మీకు ఉచ్ఛస్థితిలోకి తీసుకు వెళ్ళేటటువంటి దిశ ఇది. భవిష్యత్తులో మనల్ని ఉచ్ఛస్థితికి తీసుకువెళ్ళే టటువంటి వ్యక్తిని ఏమంటాం మనం? గురువు అంటాం కనక గురువు యొక్క పాదుకలు ఉత్తరదిశలో ఉంటాయి.

**పశ్చిమం** నెగెటివ్, శనిగారి దిశ, శనిగ్రహంగారి యొక్క దిశ పశ్చిమం. శనైశ్చరాయ నమః స్థలప్రదక్షిణలలో చేస్తూవుంటాం కదా!

అంచేత,

*ఆ గ్రహం యొక్క దిశ మీకు అర్థమవుతే ఆ గ్రహాలు మిమ్మల్ని ఏం చేస్తాయో, ఎలా చేస్తాయో, మీకు అర్థమైపోతూవుంటుంది.*

| | |
|---|---|
| **పశ్చిమం** | నెగెటివ్. |
| **తూర్పు** | పాజిటివ్. |
| **ఉత్తరం** | మీకు ఫ్యూచర్‌లో ఉపయోగపడతాయి. |
| **దక్షిణం** | మీరు వదులుకోవాల్సినవి. |

అంచేత మీరు వదిలేసుకోవాలి అనుకునే టటువంటి వస్తువులన్నీ ఎటువేపు పెట్టుకోవాలి? దక్షిణం వేపు పెట్టుకోవాలి.

భౌతికజగత్తులో ఉన్న ప్రతీ వస్తువూ కూడా నశ్వరమే. ఏ వస్తువయినా కూడా. అంచేత భౌతిక జగత్తులో మనం సంపాదించిన బరువులన్నీ ఎటు పెట్టుకోవాలి అంటే దక్షిణంవేపు కాని, పశ్చిమంవేపు కాని.

ఇంక తూర్పు వేపు సంపూర్ణ క్రియేటివిటీ. సృజనాత్మకత ఎక్కడుందని చెప్పుకున్నాం మనం? చోటు (స్పేస్)లో ఉంది అని చెప్పుకున్నాం కదా. అంచేత ఈ సృజనాత్మకశక్తి ఉన్నవేపు ఎక్కువగా ఏం ఉండాలి? ఖాళీ ప్రదేశం ఉండాలి, చోటు ఉండాలి.

ఆ చోటు మీకు ఫ్యూచర్‌లో కూడా ఉపయోగ పడాలి అంటే తూర్పుకి, ఉత్తరానికి మధ్యనున్న వింగ్. ఈ వింగ్‌ని ఈశాన్యం అంటాం.

ఉత్తరం ఫ్యూచర్‌లో ఉపయోగపడేది. తూర్పు తక్షణమే ఉపయోగపడేది. వీటి మధ్యనవుండే బిట్ ఏమవుతుంది? ఈశాన్యం అవుతుంది కనుక,

**ఈశాన్యంలో ఖాళీ చోటు ఉంచుకోండి!**
**ఈశాన్యంలో మీరు ఏ బరువులు అక్కడ పెట్టకండి!**

ఎంచేత చోటు లేకపోతే ఆలోచనలు రావు. ఆలోచనలు రాకపోతే క్రియేటివిటీ ఉండదు. క్రియేటివిటీ ఉండలేకపోతే మీ జీవితంలో మీరు అభివృద్ధి చెందరు.

**ఇది మీరు పెట్టుకునే టేబులుకి కూడా వర్తిస్తుంది.**
**అది అర్థం చేసుకోండి ఎప్పుడూ కూడా.**

అంచేత ఈ నియమము ప్రతీ చతురస్రానికి వర్తిస్తుంది. అర్థమయిందా చెప్పినదేమిటో? మనం బరువులు ఎప్పుడూ కూడా నైరుతి వేపుకి పెడతాం. అంచేత ఒక టేబుల్ పెట్టారనుకోండి, గదిలో టేబుల్ వేయాలి! ఎలా వేయాలి టేబులు? ఎక్కడేస్తాం టేబులు? వీలవుతే, గది నైరుతిలో టేబులు వేస్తాం.



టేబుల్ యొక్క ఈశాన్య భాగంలో బరువులు పెట్టం. నైరుతి భాగంలో బరువులు పెట్టుకుంటాం. దక్షిణ భాగంలో ఇంకోకళ్ళకి ఇచ్చేసేవన్నీ. ఉత్తర దక్షిణాలంటూవుంటాం కదా, కాస్త జాగ్రత్తగా ఆ వదాలను ఉపయోగించుకుంటూ ఉంటే సరిపోతుంది.

టేబుల్‌ని కూడా మీరు అలాగే ఉపయోగించుకోవాలి. ప్రతీ చోటా ఈ వాస్తుని ఉపయోగించు కోవాలి. సైన్సు ఒక చోటేనా? సైన్సు అడుగు అడుగునా మీరు ఉపయోగించుకోవాలి. ఉపయోగించుకోవటం ఎప్పుడైతే మానేశామో, ప్రతీదీ అడ్డంకులే.

మేము ఏవి చేస్తున్నా అడ్డంకులు వస్తున్నాయి! ఏం జరుగుంటుందో ఇప్పుడు మీరు చెప్పచ్చు కదా! ఇంక మీరు వాస్తు ఎక్స్‌పర్ట్స్ అయిపోయారు. ఇంక వాస్తు ఏం నేర్చుకోవక్కర్లే. ఏం జరుగుంటుంది? మీ ఇంట్లో వాస్తు ఏం చేస్తే, పెళ్ళి చేయాలనుకుంటున్నాం. సంబంధాలు వస్తున్నాయి, తప్పిపోతున్నాయి. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాం. ఇంటర్వ్యూలకెళ్తున్నాం, క్లిక్ అవటంలే. ఏం జరుగుంటుంది? ఏం జరిగివుంటే ఇవి జరగవు? ఇక్కడ మీకు అర్థమయిందా, మళ్ళా గుర్తుంచుకోండి,

తూర్పు సృజనాత్మకము.
ఉత్తరం ఫ్యూచరు.
పశ్చిమం లయం.

మీరు రెస్ట్ పుచ్చుకోవాలంటే పశ్చిమంలో రెస్ట్ పుచ్చుకోవాలి. పరిపూర్ణమైనటువంటి లయం ఎక్కడ జరుగుతుంది మరి? నైరుతిలో జరుగుతుంది కదా! అంచేత బెడ్‌రూమ్ అక్కడ పెట్టుకుంటాం. పరిపూర్ణంగా లయం అన్నమాట. మొత్తం అన్నీ లయం అయిపోతాయి.

**అన్నీ ఈశాన్యం నుంచి లేస్తాయి, నైరుతిలో లయం అయిపోతాయి.**

దక్షిణదిశలో ఏం చెప్పాను నేను మీకు? దక్షిణ, వదులేసుకోవటం. పోతాయి.

**ఆగ్నేయం** మంట మండుతుంది. అంచేత ఇక్కడ మీకు సహజంగానే అర్థమవుతోంది కదా ఇక్కడ, అగ్ని భయం.

దక్షిణంలో మీరు ఇవ్వాలనుకోవటం లేదు, కాని ఎవడో వచ్చి తీసుకుపోతాడు. దాన్ని ఏమంటాం మనం, దొంగతనం. దక్షిణం చోరభయం.

**అంచేత మీరు పుస్తకాలు చదవాలా ఏమిటి వాస్తుకి? ఏ పుస్తకాలు చదవక్కర్లే. బుర్ర ఉంటే చాలు.**
**ఆ ప్రిన్సుపుల్ అర్థమవుతే చాలు.**



## మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి రచనలు

### విశ్వకర్మ పబ్లికేషన్స్, గుంటూరు

| | | |
|---|---|---|
| 1. | గుప్తవిద్య - ఒక పరిచయం | 45.00 |
| 2. | ఆధ్యాత్మిక విద్య లక్ష్యము - అనుగ్రహమాలామంత్రము | 35.00 |

### ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్

| | | |
|---|---|---|
| 3. | గాయత్రీ రామాయణము | 30.00 |
| 4. | గాయత్రీ గీత, వేదములు, ఋక్కులు | 35.00 |
| 5. | గాయత్రీ ఉపనిషత్ | 30.00 |
| 6. | శ్రీమహాకాల చక్రవర్తి పట్టాభిషేకము | 15.00 |

### అపూర్వ పబ్లికేషన్స్

| | | |
|---|---|---|
| 7. | పృథ్విపై స్వర్గావతరణ | 30.00 |

### విబ్గ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్

| | | |
|---|---|---|
| 8. | జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవి ధ్యానవిధానము | 10.00 |
| 9. | ప్రాథమిక సాధనలు | 12.00 |
| 10. | షట్చక్ర జాగరణ | 12.00 |
| 11. | సమర్పణ | 12.00 |
| 12. | సూక్ష్మీకరణ సాధన | 12.00 |
| 13. | కుండలినీ మహావిజ్ఞాన్ | 20.00 |
| 14. | పంచ సూక్తాలు | 7.00 |
| 15. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 15.00 |
| 16. | గురుసత్తా అనుగ్రహము (కుండలినీ జాగరణ) | 15.00 |

### యుగాంతర చేతనా ప్రచురణ, తెనాలి

| | | |
|---|---|---|
| 17. | ప్రజ్ఞా పురాణం 1 నుండి 14వ భాగం వరకు (3,4 మరియు 7 భాగాలు మినహా) సెట్ - | 175.00 |

పై పుస్తకాలు కావలసినవారు పుస్తకాల ధరను ఎమ్.ఓ. ద్వారా ఈ దిగువ అడ్రసుకు పంపించిన యెడల పుస్తకాలను ఆర్డనరీ పోస్టులో పంపిస్తాము. పోస్టేజి మేమే భరిస్తాము. రిజిష్టర్ పోస్టులో పుస్తకాలు కోరేవారు మాత్రం వారికి కావలసిన పుస్తకాల ధరతో పాటు మరో రు. 15/- అదనంగా పంపించాలి.

గమనిక: 1. పోస్టులో మిస్సయిన పుస్తకాలు మరల పంపించబడవు.
2. పుస్తకాలు వి.పి.పి. ద్వారా పంపించబడవు.

ఎమ్.ఓ. పంపించవలసిన చిరునామా: Mr. M. Viswanadha Prasad,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsikh Nagar, Hyderabad - 500 036